# అక్రమ టేకు కలప పట్టివేత.....



ఎటపాక: నవంబర్ 9 ( ప్రభాత వార్త): మండల పరిధిలోని కొమ్మనాపల్లి గ్రామ సమీపంలో తెల్లవారుజామున అటవీ శాఖసిబ్బంది గస్తీ నిర్వహిస్తుండగా పదకొండు టేకు దిమ్మెలను ఏపీ 25 పి 9252 నెం గల వాహనం లో అక్రమంగా భద్రాచలం వైపు తరలిస్తుండగా అటవీ సిబ్బంది వాహనాన్ని పట్టుకొని సీజ్ చేశారు అని నెల్లి పాక రేంజ్ అధికారి బి. కొండలరావు బుదవారం పత్రిక ప్రకటన లో తెలిపారు. వాటి విలువ సుమారుగా డెబ్బై ఏమినిది వేలు ఉంటుంది అని అన్నారు. ఈ దాడుల్లో బి.బాబురావు ఎఫ్ఎస్ఓ, పి ఝాన్సీ యబ్.బి.ఓ, రాంబాబు బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

# "ధవళేశ్వరంలో ఘనంగా చందన పుట్టినరోజు వేడుకలు"



ధవళేశ్వరం, నవంబరు 9, ప్రభాతవార్త : ధవళేశ్వరంలో రాజమహేంద్రవరం రూరల్ వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం స్థానిక పోలీస్టేషన్ సెంటర్ లోని మాజీ ముఖ్యమంత్రి కీ.శే. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం ముందు పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ నాయకుడు తలారి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో తొలుత స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చందన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాధనాల శివ, పెన్నాడ జయ , ఒంటెద్దు క్రిష్ణ, షట్టర్ భాషా, మోర్త పావనమూర్తి , పట్టపగలు వెంకటలక్ష్మి, పెన్నాడ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే పర్వత ప్రసాద్



రౌతులపూడి, నవంబర్ 9( ప్రభాతవార్త ): గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్, ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని ఎస్ పైడిపాల, రాఘవపట్నం, ఎస్ అగ్రహారం లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు కోటి 20 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాలను వారు ప్రారంభించారు. అదేవిధంగా రాఘవపట్నంలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవపట్నంలో ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యే గిరిజనులను ఉద్దేశించి మాట్లాడారు. గిరిజనుల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిఅని వారు కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని గ్రామ సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి అవినీతి, లంచం లేకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. గడిచిన మూడేళ్లలో రాఘవపట్నం సచివాలయ పరిధిలో 825 కుటుంబాలకు 6,5 కోట్ల రూపాయలు నగదు బదిలీ జరిగిందన్నారు. గ్రామ సచివాలయం ద్వారా ప్రజల వద్దకే పాలన అందిస్తున్నారన్నారు. గ్రామ సచివాలయాల్లో 500 సేవలను పొందవచ్చునని వారన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా ప్రకృతి మాత ఒడిలో గిరిజనులు జీవిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు చిన దివాణం, వైస్ ఎంపీపీ సూరెడ్డి సాయి, కో ఆప్షన్ సభ్యులు సత్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాసిరెడ్డి భాస్కర్ బాబు, జల్దం సర్పంచ్ యాదల శాంతి, రాఘవపట్నం ఎంపీటీసీ అయితా నాగరత్నం, ఎస్ అగ్రహారం సర్పంచ్ సర్నం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి చెన్నాడ సత్తిబాబు, మాజీ సర్పంచ్ చెన్నాడా భీమరాజు, ఎండిఓ ఎం గోవిందు, తహసీల్దార్ ఎల్ శివకుమార్, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి



గండేపల్లి నవంబర్ 9 (ప్రభాతవార్త): గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిణి సౌమ్య సూచించారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు వైద్యాధికారిణి సౌమ్య ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ పథకంలో భాగంగా గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం,ఆహారం పట్ల పలు సూచనలు,సలహాలు ఇవ్వడం ద్వారా పౌష్టికాహారం తీసుకుని సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి నెల సక్రమంగా మందులు వాడాలని తెలిపారు.సుమారు 50 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేసినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం గర్భిణీ స్త్రీలకు గండేపల్లి గ్రామానికి చెందిన ఇమ్మంది శ్రీనివాస్ ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వల్లూరి సౌమ్య (చిన్ని), వైద్య సిబ్బంది,ఏఎన్ఎం లు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి లో రైతు భరోసా కేంద్రం ధాన్యం కొనుగోలు.

## కేంద్రాన్ని ప్రారంభించిన. ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు..



గోకవరం. నవంబర్ 9. ప్రభాత. వార్త : కొత్తపల్లి రైతు భరోసా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ రైతులందరూ దళారీలు వద్ద మోసపోకుండా ప్రభుత్వం కల్పిస్తున్న గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో వ్యవసాయం దండగ అని రైతులను చిన్నచూపు చూశారు. తర్వాత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయం దండగ కాదు, వ్యవసాయం అంటే ఒక పండుగ అనే విధంగా రైతులకు ఎన్నో ప్రాజెక్టులు కట్టించి సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు మా రాజశేఖర్ రెడ్డి అదేవిధంగా తండ్రి అడుగుజాడలోని నడుస్తున్న మా జగన్మోహన్ రెడ్డి రైతుల కోసం ఎన్నో అద్భుతమైన పథకాలు తీసుకొచ్చి వారు ఆర్థికంగా స్థిరపడే విధంగా రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పించి వారికి న్యాయం చేసిన వ్యక్తి మా జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారు. రైతులందరూ ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వమే ఈ రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి దళారీల వద్ద రైతులు నష్టపోకుండా వాళ్ల నుండి రైతులను కాపాడి రైతులకి మంచి చేస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది మా వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని శాసనసభ్యులు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం వైసిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక



శంఖవరం నవంబర్ 9 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇటీవల జగ్గంపేట, ధర్మవరం హైస్కూళ్ళలో జరిగిన నియోజకవర్గ స్థాయి అండర్ 14, అండర్ 17 క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో శంఖవరం మండలానికి చెందిన 14మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో శంఖవరం హైస్కూలుకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఆర్ ఎమ్ సుబ్రహ్మణ్యం, ఎన్ ఉమా మహేష్, ఎన్ సురేష్, యు శ్రీనివాస్, ఎమ్ యశోద, ఆర్ అనిత, ఎన్ నిహారిక ఉన్నారు. కొంతంగి కొత్తూరు హైస్కూలుకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎమ్ రమణ, టి శివమణి, ఎమ్ వంశీ, ఎమ్ ప్రకాష్, టి వరలక్ష్మి, కె అలేఖ్య, ఎన్ భార్గవి ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎంఇఓ ఎన్ వెంకటరమణ, శంఖవరం హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు యరమాటి సూర్యనారాయణ, పిడి బొమ్మిడి హరికృష్ణ, పిఇటి నానిబాబు, కొంతంగి కొత్తూరు ప్రధానోపాధ్యాయుడు ఎన్ దుర్గా ప్రసాద్, పిఇటి ఎన్ బాబూరావు, ఉపాధ్యాయులు అభినంధించారు.

# ధాన్యం కొనుగోలు సమస్యలపై

## ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి చొరవ తో కదిలిన జిలా



బిక్కవోలు ప్రభాత వార్త నవంబర్9 : ధాన్యం కొనుగోలు విధానం లో దళారుల పాత్ర లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన విధానం క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బంది గా మారడం తో ఆ సమస్యలను అనపర్తి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఇటీవల జిల్లా కు వచ్చిన ముఖ్య మంత్రి దృష్టి కి తీసుకెళ్లడం తో వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నిన్న పౌర సరఫరాల శాఖ కమిషనర్, నేడు జిల్లా కలెక్టర్ నియోజక వర్గ గ్రామాల లో పర్యటించి రైతులను నేరుగా కలసి ధాన్యం ను పరిశీలించడం జరిగింది. ఈ విధానం లో రైతు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ రైతులకు ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు. ఇది రైతు ప్రభుత్వం అని దళారుల పాత్ర వల్ల రైతులు మోసపోకూడదు అని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విధానం అధికారుల అనాలోచిత విధానం వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయని వాటిని అధిగమించి రైతుల కు ఇబ్బంది లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి ప్రభాత వార్త తో అన్నారు.

# గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనం అందజేత



ఏలేశ్వరం నవంబర్ 9 (ప్రభాతవార్త): వివేకానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం తో పాటు మధ్యాహ్న భోజనాన్ని ట్రస్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వరుపుల రాజా ఆదేశాలతో ప్రతి నెల 9వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడకుండా మధ్యాహ్నం భోజనాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సూతి బూరయ్య, వెలగల సూర్య ప్రతాపరెడ్డి, ఆసుపత్రి ఇంచార్జ్ మెడికల్ ఆఫీసర్ జి శైలజ, మండల తెలుగుదేశం నాయకులు ఉన్నారు.

# రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం ..

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారామ్



,రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త : కేంద్రంపరంగా రాష్ట్రానికి అభివృద్ధికి తోడ్పడకుండా తీవ్ర అన్యాయం చేసిన ప్రధాని మోడీ రాష్ట్రానికి ఏం మొహం పెట్టుకుని వస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారామ్ ఆరోపించారు, బుధవారం రాజవొమ్మంగి ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద సిపిఎం సభ్యుల మండల విస్తృతస్థాయి సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారామ్ మాట్లాడుతూ ఈనెల 11, 12 తేదీలలో ప్రధాని మోడీ విశాఖలో పర్యటించనున్న నేపథ్యంలో కార్మికులు, రైతులు, పేద, మధ్యతరగతి ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని పిలుపు నిచ్చారు, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వకపోగా లక్షలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించే, ప్రభుత్వానికి ఏటా లక్షలాది కోట్ల రూపాయలు ఆదాయం సమకూర్చే స్టీల్ ప్లాంటును ప్రవేటికరించేందుకు ప్రయత్నిస్తున్న బిజెపిని ప్రశ్నించాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీలు కేంద్రానికి వత్తాసు పలకడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా,రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నించాల్సిన అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి జనసేన పార్టీలు మోడీ జపం చేస్తున్నారని విమర్శించారు. ఏజెన్సీలో పరిస్థితి మరి అధ్వానంగా ఉందని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేశాయని వారిని నమ్మించినట్టేట ముంచేసారన్నారు. పోలవరం నిర్వాసితులను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, గిరిజన, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా నాయకులు ఎం వాణిశ్రీ, మండల నాయకులు కొండ్ల సూరిబాబు, కె జగన్నాథం, టి శ్రీను, దొరబాబు, తెడ్ల అబ్బాయి, పి సత్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

# 'గణపతి' కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు..



అంబాజీపేట, నవంబర్ 09, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గణపతి నాగ సత్యనారాయణ రావు (బాబులు) కుటుంబాన్ని టిడిపి నాయకులు బుధవారం పరామర్శించారు. ఈనెల 05న గణపతి బాబులు హఠాన్మరణం చెందిన సంగతి తెలిసిందే. శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం,అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గంటి హరీష్ మాధుర్ లు బాబులు కుమారుడు డాక్టర్ సంతోష్ కుమార్, సోదరులు వీరరాఘవులు, బాబిలను పరామర్శించారు. అంతకుముందు బాబులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దాసరి వీర వెంకట సత్యనారాయణ, రెడ్డి రామకృష్ణ, బొంతు పెదబాబు, అరిగెల బలరామమూర్తి, రవణం రాము, గుత్తుల చంటి, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, ముచ్చర్ల సాయిబాబు,దొమ్మేటి శ్యామ్, కత్తుల బాబులు, రాయపురెడ్డి సత్యనారాయణ, చిక్కం పల్లం రాజు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# సీలేరు కాంప్లెక్స్ లొ కాంట్రాక్టు కార్మికులను

## పర్మినెంట్ చెయ్యాలని వినతి!!



మోతుగూడెం ప్రభాతవార్త నవంబరు:9 ఏపీ జెన్ కో సంస్థకు సంబంధించి సీలెరు కాంప్లెక్స్ లొ 20 ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికులు గా విదులు కొనసాగిస్తున్న 216 మంది కార్మికులు బుధవారంనాడు మోతుగూడెం చీఫ్ ఇంజనీర్ కార్యాలయం లో ఇంఛార్జ్ సి.ఇ,వెంకటేశ్వరరావు ను కలిసారు. ఇటీవల నెల్లూరు లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు 39 మందిని 1-11-2022 న జి.ఓ.నెం163 ద్వారా పర్మినెంట్ చేయడం జరిగిందని గత 20 సంవత్సరాలుగా ఏపీ జెన్ కో సీలెరు కాంప్లెక్స్ లో పనిచేస్తున్నమని ఇక్కడ కాంట్రాక్టు కార్మికులు ని మాత్రం పట్టించుకోవడం లేదని కార్మికులంతా సి.ఇ,వద్ద వాపోయారు. గత ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులు ని పర్మినెంట్ చేస్తా అని చేయలేదు. అప్పుడు ప్రతిపక్ష నాయకుడు ఇప్పుడు ముఖ్యమంత్రి వర్యులు గా కొనసాగుతున్న వైస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర లో వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత పర్మినెంట్ చేస్తా అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం ఎర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న హామీ మాత్రం నిరవేరలేదని తెలిపారు. సీలేరు కాంప్లెక్స్ మోతుగూడెం డొంకరాయి సీలేరు లో పని చేస్తున్న మొత్తం 216 మందిని పర్మినెంట్ చెయ్యాలి అని. ప్రభుత్వం ద్రుష్టి కి మా సమస్య ను తీసుకుని వెళ్లి మాకు న్యాయం చేయాలి వారంతా కోరుతు సిఈ కి వినతిపత్రం అందించారు. స్పందించిన చీఫ్ ఇంజనీర్ మీ అర్జీని ఏపీ జెన్ కో యం.డి వారి దృష్టి కి తీసుకుని వెళతాను అని చెప్పడం జరిగిందని కార్మికులు పేపాకాయల.శ్రీను సుశిలా లక్ష్మి తదితరులు తెలిపారు.

# మూడు పీహెచ్ సిల్లో నూతన హెల్త్ అసిస్టెంట్లు వీరే

రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త :జడ్డంగి పీహెచ్ సీలో పనిచేస్తున్న సాగిన లక్ష్మయ్య రాజవొమ్మంగి పీహెచ్ సి కి బదిలీ అయ్యారు. జడ్డంగి పీహెచ్ సి కి సింగిరెడ్డి పెద్దిరాజు, కొనా రాజబాబు బదిలీ పై వచ్చారు.జడ్డంగి పీహెచ్ సీలో శ్యామూల్ తో కలిపి ముగ్గురు హెల్త్ అసిస్టెంట్స్ ఉన్నారు. బోదులూరు పీహెచ్ సి నుండి చింతల నానిబాబు, సాగిన లక్ష్మయ్య జడ్డంగి నుండి బదిలీపై రాజవొమ్మంగి పీహెచ్ సి కి వెళ్లారు. లాగరాయి పీహెచ్ సి కి బోదులూరు నుండి చదల రామిరెడ్డి రాగా ముర్రం రాజబాబు కోట పీహెచ్ సి బదిలీ అయ్యారు.

# ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంచాలు పంపిణీ

మామిడికుదురు. నవంబర్09 ప్రభాతవార్త : మామిడికుదురు మండలం లోని అప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థులకు శివకోడు గ్రామానికి చెందిన ఎన్ఆర్ ఐ పితాని నాగరాజు భోజనాలు చేసేందుకు ఉపయోగించే స్టీలు కంచాలను ఎనర్జీ డ్రింకులను అందించారు. ఈసందర్భంగా పాఠశాల ఇంచార్జ్ హెచ్.ఎం. పితాని చక్రవర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ పేదలకు తనవంతు సహాయం చేయాలనే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టానన్నారు. ఈసందర్భంగా స్థానికులు ఉపాధ్యాయులు శాలువాతో నాగరాజు ను సత్కరించారు. ఈకార్యక్రమంలో గుబ్బల సాయిబాబు, పితాని చక్రవర్తి,పాఠశాల వైస్ చైర్మన్ తులా



సుజాత, ఎంపీటీసీ బొంతు నీలిమ,వాసంశెట్టి శంకర్రావు, బొంతు మధుకుమార్,కంకిపాటి వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతిభా స్కాలర్ షిప్ లకు దరఖాస్తు ఆహ్వానం

ఏలేశ్వరం నవంబర్ 9 (ప్రభాతవార్త): ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనకబడిన ప్రభుత్వ ప్రభుత్వేతర ఆర్థిక సహాయం లభించని జిల్లా విద్యార్థులకు తోడ్పాటును అందించాలని ఉద్దేశంతో ప్రతిభా ట్రస్ట్ ద్వారా స్కాలర్ షిప్ లను అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ట్రస్ట్ కార్యదర్శి ఎం డి ఇబ్రహీం ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడి ఎన్నారై చెక్కపల్లి రమేష్ ట్రస్టీగా 2012-13 సంవత్సరంలో ట్రస్ట్ ను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ ట్రస్ ద్వారా 2022 23 సంవత్సరం గాను ఐఐటి, మెడిసిన్, ఇంజనీరింగ్, ఎంసీఏలో ప్రవేశించుటకు నీట్ లో పదివేల ర్యాంకు సాధించిన ఆర్థికంగా వెనబడిన ఒక్కొక్క విద్యార్థిని ఎంపిక చేసి ట్రస్ట్ ద్వారా ఉపకార వేతనాలు అందించడం జరుగుతుంది అన్నారు. తదుపరి సంవత్సరం ప్రతిభ కనపరిస్తే ఆ కోర్సు పూర్తయ్యే వరకు వారికి ప్రతి సంవత్సరం ఉపకార వేతనం లభించడం జరుగుతుందన్నాం wwwprathibhascholarship.com వెబ్ సైట్ నుండి దరఖాస్తులు దిగుమతి చేసుకోవాలని పూర్తి చేసిన దరఖాస్తులను వరుపుల చిట్టిబాబు, శ్రీ గణపతి వెంకట సాయి బ్యాంకర్స్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఏలేశ్వరం అనే చిరునామాకు ఈ నెల 30 తేదీ లోగా పంపించాలని మరిన్ని వివరాలకు 7396526411,9951367872 ఫోన్ నెంబర్ల సంప్రదించాలని ఆయన కోరారు.

# మానవ జీవితంలో "మాతృమూర్తి" పాత్ర మహోన్నతమైనది.- ప్రభుత్వ విప్ చిర్ల

రావులపాలెం, నవంబరు 09 (ప్రభాతవార్త) : ప్రతి ఒక్కరి జీవితంలో మాతృమూర్తి మధుర ప్రేమ మరువలేనిదని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి వారి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని విద్యార్ధిని విద్యార్థులలో మానవతా విలువలను పెంపొందించేందుకు మమకారాల పెన్నిధి నా మాతృమూర్తి- నా కృతజ్ఞతలు అనే అంశంపై పాఠశాల స్థాయిలో, భారతీయ సంస్కృతి- ప్రత్యేకత అనే అంశంపై జూనియర్ కళాశాల స్థాయిలో, నా జీవిత లక్ష్యం తద్వారా దేశాభివృద్ధి అనే అంశంపై డిగ్రీ కళాశాల స్థాయిలో విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సమావేశంలో వారిని ప్రత్యేకంగా అభినందన సత్కారం చేసారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ మానవతా విలువలను పెంపొందించేందుకు ఎన్నో మహోత్తరమైన కార్యక్రమాలు చేపడుతున్న సత్యసాయి సేవా సంస్థలు అందరికీ ఆదర్శం అన్నారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులకు మానవతా విలువల పట్ల అవగాహన కల్పిహె కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయంఅన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జాయింట్ డైరెక్టర్, రావులపాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. చప్పిడి కృష్ణ, ఎంపీపీ కర్రి



లక్ష్మి వెంకట నాగదేవి వీర్రెడ్డి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, సి.ఆర్.సి.కార్యదర్శి కర్రి అశోక్ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి, శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు అడబాల కొండబాబు, కొవ్వూరి వివేకానందరెడ్డి, మన్యం పర్వత వర్ధనరావు, ఎస్.వి.ఎస్. రెడ్డి, నడింపల్లి రామకృష్ణంరాజు, కర్రి వీర్రెడ్డి, చిర్ల వెంకటరెడ్డి, ఒంటెద్దు బంగారయ్య, కొవ్వూరి బ్రహ్మారెడ్డి, పెరవలి వెంకటేశ్వరరావు, మేడపాటి విజయభాస్కర్ రెడ్డి, చింతలపూడి రామభద్రరావు, విజేతల తల్లిదండ్రులు, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ఇండ్ల ప్యాకేజీ కి సంబంధించి గ్రామ సభలు ప్రారంభం

## - నేడు మర్రిగూడెం, పెదర్కూర్లో గ్రామసభలు



కూనవరం, నవంబర్ 9, ప్రభాతవార్త: కూనవరం మండలంలో పోలవరం ఇండ్ల ప్యాకేజీ కి సంబంధించి గ్రామసభలు నేటి నుండి ప్రారంభం కానున్నాయని స్థానిక తహసిల్దార్ అనసూయ తెలిపారు. ముందుగా బుధవారం ఉదయం మర్రిగూడెం, పెదర్కోర్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల ముంపు గ్రామాల ఇండ్ల ప్యాకేజీకి సంబంధించిన పేపర్ నోటిఫికేషన్ విడుదల అయిన విషయం పాఠకులకు విధితమే. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కూనవరం యూనిట్) సుబ్బారావు ఆదేశాల మేరకు ఈ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పేపర్ నోటిఫికేషన్లు తప్పొప్పులు గాని, అభ్యంతరాలు గాని, ఏమైనా ఉన్నట్లయితే సరిచేసుకునేందుకు గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కూడా వివరించారు. పేపర్ నోటిఫికేషన్ లో వచ్చిన మిగిలిన గ్రామాలకు కూడా వాటిలో షెడ్యూల్డ్ ఖరారు చేసి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఎస్ డి సి తెలిపారు.


BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH). A.B.R.C.F. NO. 71 PF 2021

Between:
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FKBT06G-14, Khairathabad BRANCH ...DISPUTANT
AND
Ms. A. Venkata Narayana Prasad & OTHERS ...OPPONENT

To.
1. Mr. VENKATA NARAYANA PRASAD AVULA, S/o. Pandu Ranga Rao, aged about 47years, Occ: Support manager s05 Emp id-v032, O/o. Shri Ram Value Sri Ram Life Insurance Co Ltd Ramky Selenium Plot No. 31 32 Beside Andhra Banking Training Centre Financial District GachiBowl, Hyderabad, R/o. H.NO. 3-10-20-70, RTC COLONY, RAMANTHAPUR, HYDERABAD TELANGANA.
2. SRINATH GORANTLA, S/o. ANJAIAH G aged about 31 years, Occ: Occ Senior Executive Department Administration Employee Code No. 503797 O/o. Shri Ram Life Insurance Co Limited Ramky Selenium Gachi Bowli Hyderabad, R/o. F NO.312, VITTAL WADI, NARAYANGUDA, HYD. TELANGANA.
3. NAGASIVARANI BADDHAPU, W/o. SUNKARA NAGESWARA RAO B, aged about 39 years, Occ: Occ Deputy Manager Employee Code No. N 01217, Department Underwriting, O/o. Shri Ram Life Insurance Co Ltd Head Office Plot No. 31 32 5th Floor, Gachi Bowli Hyderabad, R/o. H.NO.28, RAJA RAJESHWARI NAGAR, WEST GODAVARI, ANDHRA PRADESH.
4. MADHAVA RAO KOSANAM, S/o. VENKATA RAMA RAO K, aged about 46 years, Occ: Technical Manager Emp. Code-m177, Shriram Value Gachibowli Hyd, R/o. H. NO.8-3-231/ 55/A/1, SRI KRISHNA NAGAR, YOUSUFGUDA, HYD. TELANGANA.
5. KALYANI S D N S, W/o. PRABHAKAR Svvs, aged about 38 years, Occ: Customercare Emp Code-k010301, Shriram Life Insurance Co Limited Plot No. 31 32 5th Floor Ramky Selenium Financial District Gachi Bowli Hyderabad, R/o. F NO.2-1, SUBBALAXMI APRT, GREEN HILLS COLONY KOTHAPET, HYD. TELANGANA.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs.1,01,915/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 15-11-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.

By order of the court.
B.SRIHARI, ADVOCATE, HYDERABAD


# సిబ్బంది అంతా సమన్వయంతో పనిచేయాలి

పెదపూడి, నవంబర్ 9, ప్రభాతవార్త : బుధవారం పెదపూడి మండలం లోని గొల్లల మామిడాడ రైతు భరోసా కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు ఆర్బికే లో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని ఆదేశించారు. తేమశాతం వంటి ధాన్యం నాణ్యత ప్రమాణాలు, కనీస మద్దతు ధరలు, ధాన్యం సేకరణకు ఆర్బికే స్థాయిలో అందుబాటులో ఉన్న సౌకర్యాల పైన రైతులకు అవగాహన కల్పించాలన్నారు. దళారుల ప్రమేయం లేకుండా రైతు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర లభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక యుతంగా చేపట్టిన చర్యలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి మండల స్థాయిలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆమె వెంట కాకినాడ ఆర్డిఓ బివి రమణ, తాసిల్దార్ టి సుభాష్, ఇతర వ్యవసాయ రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు.


# రోడ్డుకు ఇరువైపులా తుప్పలు తొలగింపు



అడ్డతీగల, నవంబరు9,ప్రభాత వార్త: మండల కేంద్రమైన అడ్డతీగల నుండి వై.రామవరం, రంపచోడవరం గోకవరం వెళ్లే ప్రధాన రహదారిపై వేటమామిడి గ్రామ సమీపంలో ఉన్న మద్దిగడ్డ కాలువ వంతెన పై తుప్పలు పెరిగిపోయి వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ పరిస్థితిలో విధి నిర్వహణలో భాగంగా నిత్యం అదే రహదారిపై ప్రయాణించే అడ్డతీగల అటవీశాఖ రేంజ్ అధికారిని లలిత కుమారి సామాజిక బాధ్యతలో భాగంగా తమ సిబ్బంది సహాయంతో ఆ ప్రాంతానికి చేరుకొని తమ వంతు సాయం గా శ్రమదానం చేసి వంతెనపై ఉన్న తుప్పలను తొలగించారు. ఈ విషయం పై పలువురు గ్రామస్తులు,వాహనదారులు అభినందించారు.

# నాలుగు గిరిజన గ్రామాల్లో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు..సర్పంచ్ సవిరాల చంద్రుడు

రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త : రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీలో గతనెల 28 తేదీన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి కి గొబ్బిల మడుగు, బోనంగిపాలెం, బూసిలిపాలెం, గదువుకుర్తి గ్రామాల్లో ఇనుప విద్యుత్ స్తంభాలు ప్రమాదాలు నుండి కాపాడాలని గిరిజన మహిళలు మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే చొరవతో కేవలం.10 రోజుల్లో విద్యుత్ నూతన స్తంభాలు, వైరును ఏర్పాటు చేయడం జరిగింది. పలుమార్లు ఎమ్మెల్యేకు ఇదే సమస్యను సర్పంచ్ సవిరాల చంద్రుడు తీసుకొని వెళ్లారు. వార్తలో ఇనుప విద్యుత్ స్తంభాలు ప్రమాదాలు నుండి కాపాడాలని ఎమ్మెల్యేకు మొర అంటూ గత నెల 29న వార్తలో ప్రత్యేక కథనం వెలువడింది. నాలుగు గ్రామాల్లో 35 నూతన విద్యుత్ స్తంభాలు కొత్తవైరును ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే ధనలక్ష్మి, సర్పంచ్ చంద్రుడు, మండల పార్టీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జడ్పీటీసీ వడుగుల జ్యోతి ప్రజాప్రతినిధులకు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.



# ఈ 21 న మాదిక - ఉప కులాల కార్తీక వన సమారాధన

అమలాపురం రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త :అమలాపురం రూరల్ మండలం నడిపూడి గ్రామంలో ఈ నెల 21 తేదీన భారత మాజీ ఉపప్రదాని స్వర్గీయ డా:బాబూజగజ్జీవన్ రామ్ కమ్యూనిటి హాల్ నందు డా:బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో 'మాదిగ-ఉపకులాల కార్తీక వనసమారాధన' కార్యక్రమ కరపత్రాన్ని కోనసీమ దండోరా నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగజాతి ఔన్నత్యాన్ని,గొప్పతనాన్ని చాటిచెప్పేలా,మన ఐక్యతను చాటుతు ఈ ఆత్మీయ కలయికను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంపల సత్యప్రసాద్, దూరి రాజేష్ , చుట్టుగుల్ల నీలకంఠం, కొల్లి సూర్యారావు, ఆకుమర్తి ఆశీర్వాదం,ఆకుమర్తి శ్రీను,బొమ్మి బాలరాజు, మల్లవరపు సత్తిబాబు,గంపల వెంకటరావు,ఆకుమర్తి రాజు,చోడే ధర్మ,పాపగంటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని రూపొందించాలి

ఎటపాక: నవంబర్ 9 ( ప్రభాత వార్త): మండల పరిధిలోని పాత కొండేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆదివాసి టీచర్ అసోసియేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏ.టి.ఏ.ఏపీ ప్రధాన కార్యదర్శి కణితి శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆదివాసి టీచర్ల రాజ్యాంగపరమైన హక్కులు పరిష్కారం కోసం గిరిజనేతర సంఘాలతో కొట్లాడి కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఆ రోజుల్లో వచ్చిందన్నారు. ఈరోజు ఏజన్సీ టీచర్ల కు న్యాయబద్ధమైన ,సమస్యలను పరిష్కరించడంలో ఏ. టి. ఏ. సంఘం ముందుండి పోరాటం చేస్తుందని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో జీవో నెంబర్ 3కి ప్రత్యామ్నాయంగా ఏజన్సీ ఉద్యోగ నియామక చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఐటీడీఏ రంపచోడవరం పరిధిలో ఉన్నటువంటి ఉపాధ్యాయ ప్రమోషన్స్ స్థానిక ఆదివాసి టీచర్స్ తో మాత్రమే నింపాలని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్య అతిథి గా పాల్గొన్న ఏ.టి.ఏ రాష్ట్ర కార్యదర్శి పూసం. శ్రీను మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో చట్టాలను పగడ్బందీగా అమలు చేసి ఆదివాసుల ఉనికిని, మనుగడను, సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని అన్నారు. ఆదివాసుల హక్కులు ఉద్యమాల ద్వారానే సాధ్యమని ఉద్యమాలు చేయడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నూపా అనిల్ , గౌరవ అధ్యక్షులు కనితి రామకృష్ణ ,శ్రీశైలం శ్రీను మండల అధ్యక్షులు కాకరాజు .మండల ప్రధాన కార్యదర్శి పాయం ప్రసాద్. పూరి కిరణ్ ఆపక నాగేశ్వరావు మహిళా అధ్యక్షురాలు గంగాభవాని , ప్రధాన కార్యదర్శి గురు సుహాసిని తుర్రం రజనీ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేందాలు సద్వినియోగం చేసుకోండి.

సీతానగరం నవంబర్ 9 ప్రభాతవార్త : మండలంలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ సత్యనారాయణ రాజు తెలిపారు. విలేకర్లతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం మండలంలో ఉన్న 17 రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర 17శాతం తేమతో ఉన్న ధాన్యం సాధారణ రకం రూ 2040రూపాయలు, 75కేజీలు రూ 1530రూపాయలు, ఏ గ్రేడ్ రకం రూ 2060 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని అన్నారు. బొబ్బిలంక ములకల్లంక, చినకొండేపూడి -12 ఉండేశ్వరపురం, ఇనుగంటివారిపేట, కాటవరం, కూనవరం, మిర్తిపాడు, ముగ్గుళ్ళ, మునికూడలి, పురుషోత్తపట్నం, నాగుపల్లి, రఘుదేవపురం- 1,2, సింగవరం, వంగలపూడి, చినకొండేపూడి1, 2, హుండేశ్వరపురం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని ధాన్యాన్ని తరలించే రైతులు రైతు భరోసా కేంద్రాల్లో విఏఏ, విఆర్వో, విహెచ్ఏ లను సంప్రదించి రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఆల్ గేమ్స్ ఛాంపియన్ గా ములగపూడి హై స్కూల్ విద్యార్థుల హవా




రౌతులపూడి,నవంబర్ 9( ప్రభాతవార్త ): ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ 14, 17 విభాగాల్లో జరిగిన క్రీడా ఎంపిక పోటీల్లో ఆల్ గేమ్స్ ఛాంపియన్ గా ములగపూడి హై స్కూల్ విద్యార్థులు హవా చాటారు. మొత్తం 47 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో విజయం సాధించారు. అండర్ 14 విభాగంలో బాలుర, బాలికల ఖోఖో, వాలీబాల్, టెన్ని కాయిట్, బాల్ బాడ్మింటన్, కబాడీ మరియు బాలికలషటిల్, త్రో బాల్ లో విజయం సాధించారు. అదేవిధంగా అండర్ 17 విభాగంలో ను ఎంపికయ్యారు. ఈనెల 21 నుండి 27 వరకు జిల్లా స్థాయిలో జరిగే క్రీడా ఎంపిక పోటీలకు హాజరవుతారని పాఠశాల పీడీ వెంకటరాజు తెలిపారు. విద్యార్థుల క్రీడా ప్రతిభకు శిక్షణ ఇచ్చిన పిడి వెంకటరాజు, పి ఈ టి నాగార్జున ను మరియు సహకరించిన హెచ్ఎం చిట్టమ్మ, ఉపాధ్యాయులను గ్రామ పెద్దలు అభినందించారు.

# వ్యక్తిగత నిబద్ధతతో అవినీతిని అంతమొందించాలి

## - అటవీ అకాడమీ డైరెక్టర్ పిఏవి ఉదయ భాస్కర్

రాజమహేంద్రవరం సిటీ, నవంబర్ 9, ప్రభాతవార్త : భారతదేశంలో అవినీతి నిర్మూలన పౌర బాధ్యత తోనే సాధ్యమని, ప్రతి పౌరుడు తన వ్యక్తిగత నిబద్ధతతో తన పరిధిలో అవినీతిని అంతమొందించే కృషిని నిర్వర్తించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అకాడమీ డైరెక్టర్ పిఏవి ఉదయభాస్కర్ పేర్కొన్నారు. అకాడమీలో శిక్షణ పొందుతున్న ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, బీట్ అధికారులకు జాతీయ విజిలెన్స్ వారోత్సవాల పైన, మరియు అవినీతి నిర్మూలన పై అవగాహన కల్పించడం కోసం బుధవారం వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అకాడమిక్ డైరెక్టర్ విచ్చేసి ప్రసంగించారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నేను ఉన్నచోటనే ఉంటానని, అయితే దేశం మాత్రం ముందుకు వెళ్లాలంటే ఇది సాధ్యం కాదని తెలిపారు. అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ టీ.చక్రపాణి, మరో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎన్వి. శివరాం



ప్రసాద్, డైరెక్టర్లు టి. శ్రీనివాసరావు, ఏవి.రమణమూర్తి,ట్రైనీలు రాకేష్ కుమార్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.ఫారెస్ట్ రేంజ్ అధికారి అనూష ఆధ్వర్యంలో ట్రైనీలు అవినీతికి వ్యతిరేకంగా పోరాడతామని, ఆదర్శవంతంగా వ్యవహరిస్తామని పేర్కొంటూ సమగ్రత ప్రతిజ్ఞ చేశారు.

# బొమ్మ బొరుసు ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు అరెస్ట్

జగ్గంపేట నవంబర్ 9 ప్రభాతవార్త :జగ్గంపేట మండలం నరేంద్రపట్నం గ్రామం దగ్గరలో బొమ్మ బొరుసు ఆడుతున్నట్లు జగ్గంపేట ఎస్సై రఘునాధరావుకు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ రఘునాధరావు శుక్రవారం తమ సిబ్బందితో నరేంద్రపట్నం గ్రామ చివరన నిర్వహిస్తున్న బొమ్మ బొరుసు ఆటపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బొమ్మ బొరుసు ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 8,070/- రూపాయలు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు.



# 11న మంత్రి విశ్వరూప్ రాక



అమలాపురం, నవంబరు9,ప్రభాతవార్త : రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ఈనెల పదకొండవ తేదీన తమ స్వంత నియోజకవర్గం అమలాపురం విచ్చేస్తున్నారు.ముంబైలో జరిగిన ఆపరేషన్ విజయవంతమై హైదరాబాదులో విశ్రాంతి తీసుకున్నానంతరం సంపూర్ణ ఆరోగ్యంతో జిల్లాకు రానున్నారు. ఆరోజు ఉదయం 11 గంటలకు రాజమండ్రి మధురపూడి విమానాశ్రయంకు చేరుకుంటారు.అక్కడి నుంచి నేరుగా అమలాపురం చేరుకుని కాటన్ గెస్ట్ హౌస్ లో అందుబాటులో ఉంటారని వైకాపా నేతలు తెలిపారు.

# ఎర్రజెండా రెపరెపల మధ్య అమరవీరుల సంస్మరణ సభ

జగ్గంపేట నవంబర్ 9 ప్రభాతవార్త : అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రం జగ్గంపేటలో ట్రావెల్స్ బంగ్లా ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 38వ వర్ధంతిని పురస్కరించుకుని అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. ముందుగా రైతుకూలీ సంఘం శ్రేణులు ఎర్రజెండాలు చేతపట్టి ట్రావెల్స్ బంగ్లా నుండి పోలీస్ స్టేషన్ ,బస్టాండ్ మీదగా పంచాయతీ వరకు, తిరిగి సభాస్థలి వరకు ప్రదర్శన నిర్వహించారు. అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినదీస్తూ, బూటకపు ఎన్కౌంటర్లు ఖండించాలి అంటూ, నినదించారు. అనంతరం సభను ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బాదంపూడి బాబురావు అధ్యక్షతన నిర్వహించారు. సభలో ముందుగా మూడు నిమిషాలు మౌనం పాటించి భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు.

# రామవరం, రామవరంపాడు అన్ని ఇళ్ళకు ముంపు పరిహారం చెల్లించండి

వి. ఆర్. పురం, నవంబర్ 9,ప్రభాతవార్త : మండల పరిదిలోని రామవరం, రామవరంపాడు గ్రామాల్లోని 270 ఇళ్ళకు ముంపు పరిహారం ఇప్పించాలని కోరుతు, గురువారం ఎంపిపి కారం లక్ష్మి, జడ్ పి టి సి వాళ్ళ రంగారెడ్డిల ఆద్వర్యంలో ఆయా గ్రామాల బాదిత ప్రజలు చింతూరు సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ కు చింతూరు ఐ టి డి ఎ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. పై రెండు గ్రామాలు జూలై నెలలో సంభవించిన గోదావరి వరదలకు పూర్తిగా మునిగిపోవటంతో, ప్రజలు సర్వం కోల్పోయి నిర్వాసితులైన విషయం పాఠకులకు విధితమే. అయితే అదికారులు 2.10.22 న పోలవరం పరిహారం కోసం న జారీ చేసిన సర్వే నోటిఫికేషన్ లో 270 ఇళ్ళకు గాను 166 ఇళ్ళే జారి చేయటంతో, మిగిలిన 104 గృహాలకు చెందిన బాదితులు తీవ్ర ఆందోళన చెందారు. ఈ



కార్యక్రమంలో రామవరం సర్పంచ్ రవ్వా బుచ్చమ్మ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం మండల నాయకులు వడ్లాది రమేష్, కారం సుందరామయ్య, టిడిపి మండల కార్యాదర్శి బురకా సారయ్య, ఆ పార్టి మండల నాయకులు సవలం రాజు తదితర నాయకులు, రామవరం, రామవరంపాడు గ్రామాల ప్రజలు పాల్గోన్నారు.

# చదువుతోపాటు ఆటలునేర్పించే బాధ్యత ఉపాధ్యాయులదే- పి ఓ సూరజ్ గనోరే

రంపచోడవరం, నవంబర్ 9 ప్రభాత వార్త : రంపచోడవరం మండలం ముసురుమిల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో రంపచోడవరం నియోజకవర్గస్థాయి ఆటల పోటీలను ప్రాజెక్ట్ అధికారి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, సూరజ్ గనోరే మాట్లాడుతూ రంపచోడవరం,చింతూరు డివిజన్ పరిధిలోని 11 మండలాలలోని వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులతో ఆటలు పోటీలు నిర్వహించడం జరిగిందని అదేవిధంగా ఆయా మండలాలలోని వివిధ ఆటల పోటీలలో నెగ్గిన విద్యార్థులకు ఈనెల 9, 10 వ తేదీలలో వాలీబాల్, కబాడీ, కోకో, విలువిద్య, హ్యాండ్ బాల్, సెటిల్ బ్యాట్మెంట్, వివిధ అరకాలైన ఆటలపై నియోజకవర్గ స్థాయిలో క్రీడలు నిర్వహించి డివిజన్ స్థాయిలో వివిధ ఆటలపై నెగ్గిన విద్యార్థులను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆటల పోటీలకు తీసుకొని వెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు, అదేవిధంగా మొత్తం 11 మండలాలలోని 56 స్కూళ్ల కు సంబంధించిన 800 మంది బాలబాలికలను ఈ నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలకు తీసుకురావడం జరిగిందని అదేవిధంగా 120 మంది ఫిజికల్ డైరెక్టర్ లు, పీఈటీలతో ఈ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ 11 మండలాలకు సంబంధించిన విద్యార్థులకు భోజన వసతి సౌకర్యం ఏర్పాటు



చేయడం జరిగిందని అదేవిధంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు పరివేక్షించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు, విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్యం ఉన్న యెడల వెంటనే స్పందించి ఆసుపత్రికి తీసుకొని వెళ్లి వైద్య పరీక్షలు చేయించాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, సి హెచ్. శ్రీనివాసరావు, ఏ టి డబ్ల్యూ ఓ, రామ తులసి, మండల విద్యాశాఖ అధికారి, కెవివి.సత్యనారాయణ దొర, ప్రధానోపాధ్యాయులు కె.ఆర్.పి కుమార్, స్కూల్ గేమ్స్ సహాయ కార్యదర్శి, యం, సృజన దొర, ఫిజికల్ డైరెక్టర్లు, కె. తిరుపతిరావు, కె. పోతురాజు, మంగయమ్మ,నాగిరెడ్డి, మురళి, రామాయమ్మ, వార్డెన్లు, వెంకన్న దొర, రాజారావు, తదితరులు పాల్గొన్నారు,

# ఇర్రిపాకలో ఫ్యామిలీ డాక్టర్ విధానం మెడికల్ క్యాంపు

జగ్గంపేట నవంబర్ 9 ప్రభాతవార్త : ఇర్రిపాక గ్రామం హెల్త్ సబ్ సెంటర్ నందు జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ విధానం మెడికల్ క్యాంపు ను జగ్గంపేట నియోజక వర్గ శాసన సభ్యులు గౌరవ నీయులు శ్రీ జ్యోతుల చంటి బాబు గారు ప్రారంభించారు .ఈ సందర్భం గా అక్కడి వైద్యం కోసం వచ్చిన గ్రామ ప్రజలను , డాక్టర్ వై . శ్రీరామ్ ను కార్యక్రమం జరుగుతున్న విధానం అందుతున్న వైద్య సేవలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు . ఈ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ,అందులో భాగం గా ప్రతి కుటుంబానికి ఒక డాక్టర్ ఉన్నారనే భరోసా కల్పించడం కోసం ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రవేశ పెట్టడం జరిగిందని ఈ క్యాంపు ను గ్రామ ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. వైద్యులు ,ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలకు మంచి గా వైద్య సేవలు అందించాలని కోరారు .ఈ సందర్భం గా వైద్యం కోసం వచ్చిన వారికి ఉచితం గా మందులు పంపిణి చేసారు .ఈ కార్యక్రమం



లో కిర్లంపూడి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ తోట రవి గారు . జగ్గంపేట మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గౌరవనీయురాలు శ్రీమతి కొరిపల్లి నాగ లక్ష్మి గారు , ఇర్రిపాక గ్రామ సర్పంచ్ గౌరవనీయురాలుశ్రీ మతి తిర్రి దేవి గారు ఆరోగ్య సిబ్బంది , అంగన్వాడి కార్యకర్తలు సూపర్ వైజర్ లు , ఆషా కార్యకర్త లు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ వాలెంటీర్లు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ కు ఎన్నికలు



అమలాపురం,నవంబరు9,ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యూత్ కాంగ్రెస్ సమావేశం అమలాపురంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన సమావేశం జరిగినది.కోనసీమ జిల్లాకు తమిళనాడు రాష్ట్రం నుంచి రతీఫ్ని యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జి హాజరవ్వడం జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రతీఫ్ హాజరై జిల్లాకు యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా రతీఫ్ ఎన్నికల ప్రక్రియను కార్యకర్తలకు వివరించారు. ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేసి జిల్లాకు యూత్ కాంగ్రెస్ నుంచి పార్టీకి కష్టపడే యువకుడిని సూచిస్తామని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అయితాబత్తుల సుభాషిణి అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ మాచవరపు శివన్నారాయణ,ధోనిపాటి విజయలక్ష్మి ,యార్లగడ్డ రవీంద్ర,ముల్లేటి వెంకటేశ్వరరావు,సుగ్గు ప్రసాద్,అయితా బత్తుల కుమార్ సింగ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# బివిసి విద్యార్థి స్టేట్ లెవల్ చెస్ పోటిల్లో ద్వితీయ స్థానం కైవసం



అమలాపురం రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త : అమలాపురం రూరల్ మండలం భట్ల పాలెం గ్రామం లోని బివిసి కళాశాల విద్యార్థి కి రాష్ట్ర స్థాయి చెస్ పోటిల్లో రెండవ స్థానం బివిసి భట్లపాలెం కళాశాల నందు పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్న డి ఎస్ ఎస్ యు సాత్విక్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ ఛాంపియన్ షిప్ సబ్ జూనియర్స్ విభాగ పోటీలు గుంటూరు లో 5/11/22 నుండి 6/11/22 వరకు జరగగా దీనిలో రెండవ స్థానం సాధించి నేషనల్ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపిక అయ్యాడు నేషనల్ స్థాయి పోటీలు 28/11/22 నుండి మొదలయ్యి 06/12/22 వరకు న్యూ ఢిల్లీ నందు జరుగుతాయి. ఈసందర్భంగా విద్యార్థి విజయాన్ని కళాశాలల సెక్రటరీ బోనం కనకయ్య, చైర్మన్ బోనం కృష్ణ సతీష్ , పిన్సిపాల్ డిఆర్ జెవిజి రామారావు, ఏఓ జక్కం కృష్ణారావు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఫణిశంకర్ పీడీ లు సతీష్ మరియు మాధవి లు అభినందనలు తెలియజేసారు

# నూతన ప్రక్రియ తో కొద్దిగా ఆలస్యం వాస్తవమే: కలెక్టర్ కె. మాధవి లత

అనపర్తి నవంబర్ 9 ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలులో దళారీ వ్యవస్థను పూర్తిగా నివారించడానికే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో నూతన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని దీంతో కొనుగోలులో కొద్దిగా ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవమేనని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె . మాధవి లత అన్నారు. బుధవారం మహేంద్రవాడ రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ మాధవి లత ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రైతు సమస్యలన్నిటిని అధిగమించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. తదనంతరం ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని వెంటనే స్పందించి కలెక్టర్ తో మాట్లాడి రైతు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందని చెప్పారు. తదనుగుణంగా మంగళవారం



పౌరసరఫరాల కమిషనర్ అరుణ్ కుమార్ నేడు జిల్లా కలెక్టర్ మాధవి లత రావడం జరిగిందని ఎమ్మెల్యే సత్తి చెప్పారు. దళారులు, మధ్యవర్తుల కారణంగా రైతు మద్దతు ధర కోల్పోకూడదనే ఉద్దేశంతో కొనుగోలు విధానములో కొన్ని కొన్ని మార్పులు చేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఆర్డీవో చైత్ర వర్షిణి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి ,ఇతర ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో

## ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డికి జన నీరాజనాలు.

బిక్కవోలు ప్రభాత వార్త నవంబర్9.ఈరోజు మండలం లో సింగంపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లతో కలిసి పర్యటిస్తూ గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు అలాగే స్థానికంగా ఉండే సమస్యలపై ఆరా తీసి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు చేకూరిన లబ్ధిని వివరించిన శాసనసభ్యులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మరోసారి సీఎం గా ఆశీర్వదించాలని అని



కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కి బ్రహ్మ రథం పట్టారు.ఎమ్మెల్యే సత్తి కి,ముఖ్యమంత్రి జగన్ కు జే జే లు పలుకుతూ ఆయన వెంట నడిచారు.

# ఉప్పలపాడు లో భారీ అన్న సమారాధన

గండేపల్లి నవంబర్ 9 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద బుధవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఉప్పలపాడు గ్రామానికి చెందిన జోశ్యుల రాంబాబు ఆర్థిక సహాయంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్యచంద్ర ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పలపాడు గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం స్థాపించినప్పటినుండి 13 సంవత్సరముల నుండి ఈ అన్న సమారాధన కార్యక్రమం చేపడుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన



తెలియజేశారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# గర్భిణీ స్త్రీల సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాకలెక్టర్



కోరుకొండ నవంబర్ 9 (ప్రభాతవార్త) కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డా, కే మాధవీలత, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజాలు అక్కడ గర్భిణీ స్త్రీలకు జరుగుతున్న సీమంతాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ స్త్రీలలో చిన్నారుల్లో పౌష్టికాహార లోపం లేకుండా బలవర్ధకమైన ఆహారాన్ని సక్రమంగా అందజేయాలని రక్తహీనత తలెత్తకుండా తగిన విధంగా అవగాహన కల్పిస్తూ ఉండాలని ఐసిడిఎస్ పిఓ కు సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు బట్టలు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గొల్లపల్లికి ఘన స్వాగతం

## - మాజీ మంత్రి మల్లాడిపై నిప్పులు చేరిగిన ఎమ్మెల్యే గొల్లపల్లి

యానం నవంబరు 9, ప్రభాతవార్త యానం నియోజకవర్గం పుద్దిచ్చేరి యానాం లో ప్రజా సమస్యలపై పుద్దిచ్చేరి అసెంబ్లీ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేసి ముఖ్యమంత్రి రంగస్వామి నుండి నెల రోజుల్లో సమస్యలు పరిష్కరిస్థానాన్ని హామీ తీసుకున్న తర్వాత ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ దీక్ష విరమించారు.నేడు పుద్దిచ్చేరి నుండి యానాం వచ్చిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కు ఆయన కార్యకర్తలు అభిమానులు,మద్దతుదారులు ఘన స్వాగతం పలికారు.తొలుత యానాం పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. యానాం నియోజకవర్గ అభివృద్ధిలో మాజీ మంత్రి అడుగడుగునా అడ్డుపడుతున్నాడు అని యానాంలో అనేక సమస్యలు ఉన్నాయి, కానీ మన మాజీ మంత్రికి పేకాట క్లబ్బులే అసలు సమస్యగా కనబడుతోందని నేను పెట్టిన డిమాండ్లకు ముఖ్యమంత్రి, స్పీకర్ ఇతర మంత్రులు సానుకూలంగా స్పందించారు అని తెలిపారు.యానాంలో ముఖ్యంగా ప్రజా ఆరోగ్య పరిస్థితి చాలా దారుణంగా ఉందని దీనిపై పోరాటం చేస్తున్నారన్నారు.మాజీ మంత్రి మతిభ్రమించి మాట్లాడుతున్నారని నన్ను ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని యానాంలో పేకాట క్లబ్బులు ఒక్కటే సమస్యకాదు



అని ఇక్కడ చాలా సమస్యలు ఉన్నాయన్నారు,నేను ప్రతిపాదించిన పదిహేను సమస్యలను పరిష్కరిస్తే నేను వెంటనే రాజీనామా చేస్తానన్నారు నెల రోజులలోపు సమస్యలను పరిష్కరించకపోతే నాకు ఓట్లు వేసిన పదిహేడు వేల మందితో కలిసి అసెంబ్లీ ఎదుట నిరాహారదీక్షకు కుర్చుంటానని ఆయన అన్నారు..

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

